
## అడల్ట్స్ ఓన్లీ కథ A

''జ్యోతన్నయ్యా!'' అందొక మెత్తని స్వరం.

నన్నెవరో పిలుస్తున్నారని వెనక్కి తిరిగాను. కొద్దిగా లావయ్యింది. జుట్టు షార్ట్‌గా కట్ చేసుంది.

''మిన్నీ!'' అని దాన్ని దగ్గరకు లాక్కుని, నెత్తి మీద ఒక మొట్టికాయ వేశాను.

# కులాసా రాదోయ్ రమ్మంటే



''ఏమిటే, నేను లేకుండా చూసి జుట్టంతా పీక్కుని నమిలి మింగేశావా, అంత పొట్టిగా అయిపోయిందీ?'' అన్నాను.

''స్టేట్స్‌లో పెద్ద హార్ట్ స్పెషలిస్టువై కూడా మొట్టికాయలెయ్యడం మర్చిపోలేదన్నమాట! జుట్టు బాగానే పెరిగిందిలే. ఈమధ్యే పని ఒత్తిడి ఎక్కువయి, బాబ్ చేయించేసుకున్నాను, కేర్ తీసుకోలేక'' ఇద్దరం మా వయసుల్లోంచి చాలా చాలా ఏళ్లు మైనస్ చేసేసుకుని, చిన్నప్పటి అనుబంధం రీకేప్చర్ చేసుకుంటూ వుండిపోయాం, క్షణం పాటు.

''సౌదా, జ్యోతీ, రండి, రండి, భోజనాలు వడ్డించేస్తున్నారు'' అని పెళ్లివారి దగ్గరనుండి పిలుపు వచ్చిందింతలో.

''జ్యోతన్నయ్యా, ఇదుగో నా కార్డు. ఫోను చెయ్యి'' అని మిన్నీ నా చేతిలో ఒక విజిటింగ్ కార్డ్ పెట్టి, హడావిడిగా వెళ్లిపోయింది. కార్డు చూసాను.

''సౌదాఘర్, హౌస్ ఆఫ్ కార్పొరేట్ ఇమేజ్ మేకర్స్, సౌదామిని, చీఫ్ కన్సల్టెంట్'' అనుంది. ఫోన్లూ, ఫేక్సులూ, ఈ-మెయిలూ అవీ ఇంప్రెసివ్‌గా అయిదారు లైన్లున్నాయి.

సౌదామిని మా పెద్దనాన్నగారి కూతురు. వైజాగ్‌లో నాకు మెడికల్ సీటు వచ్చినప్పుడు హాస్టలు సదుపాయంగా వుండదని పెదనాన్నగారింట్లో ఒక గదిలో వుండేవాడిని. మిన్నీకప్పుడు ఎనిమిదేళ్లు. కాబూలీవాలా సినిమాకి తీసికెళ్లి, అప్పటినుంచీ దాన్ని 'మిన్నీ' అని నేనే పిలిచేవాడిని. నన్నొదిలి ఒక్క క్షణం వుండేది కాదు.

సాయంత్రం నేను కాలేజీ నుండి ఇంటికి వచ్చేసరికి, గేటు దగ్గర ఆర్చీలు పట్టుకుని వేళ్లాడుతూ కనిపించేది, నా కోసం ఎదురు చూస్తూ, జుట్టు ఒక్కొక్క పాయా జడల్లోంచి లాగి, పళ్లతో కొరికి

**సుగుణ**

తెంపుతూ వుండేది. నన్ను చూడగానే ఆ పనాపేసి, ఒక్క దూకులో నా కాళ్లని చుట్టేసుకునేది. ఒక్కోసారి, నేను వెనకనించి దానికి కనిపించకుండా వచ్చి, నెత్తిమీద ఒక్క మొట్టికాయ వేసేవాడిని. అప్పుడు కానీ ఆ జుట్టు కొరకడం మానేది కాదు. నా మెడిసన్ చదువంతా పూర్తయి, దాని తలంతా బొప్పి కడితేనే కానీ, ఆ అలవాటు పోలేదు.

## నాకు తెలుసు

'నీ మనసు నాకు తెలుసు' చిత్రం అనుకున్నంత హిట్ కాకపోయినా నిరాశ చెందక తరువాత వచ్చిన 'వర్షం'తో ఆనందంగా ఉంది త్రిషా. ఈ చిత్రం ఆమెకి అవకాశాల వరదని సృష్టించింది. 'ఈ చిత్రం హిట్ అవుతుందని ఊహించాను. కానీ ఇంత భారీ హిట్ అవుతుందనుకోలేదు. బాలీవుడ్‌లో దర్శకులు, టెక్నీషియన్లు ఎంతో నిజాయితీతో పనిచేస్తారు. వారిలో సహనం కూడా చాలా ఎక్కువే అంటోంది. తెలుగులో హిట్ అయిన 'ఒక్కడు'ని తమిళంలో రిమేక్ చేస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది త్రిషా. 'వర్షం' నిర్మాత ఎం.ఎస్.రాజు నిర్మిస్తున్న మరో చిత్రంలో ఆమె నటిస్తోంది. వీటితోపాటు మహేష్‌బాబు నటించే మరో చిత్రంలో ఆమె నటిస్తోంది.



కాన్వొకేషన్‌కి పెదనాన్నగారితో వచ్చింది. అక్కడ పేర్ల మిక్సప్‌లో నన్ను ఆడపిల్లల వైపు వేసేసారు. మా ప్రొఫెసరు పొరపాటు గ్రహించి, మళ్ళీ నన్ను ప్రాపర్‌గా 'పరం జ్యోతి' అని ఎనౌన్సు చేయించాడు. ఇంటికొచ్చి కళ్లమ్మట నీళ్లొచ్చే దాకా నవ్వింది. ఆ కన్నీళ్లే నేను స్టేట్స్‌కి హయ్యర్ స్టడీస్‌కి వెళ్తూంటే, మళ్ళీ అంతసేపూ ప్రవహించాయి. ఇన్నేళ్లకి, ఇలా పెళ్లిలో కలుసుకుని, దాన్ని 'మిన్నీ' అని పిలిచేసరికి, నా మనసంతా వాత్సల్యంతో నిండిపోయింది.

స్టేట్స్‌లో వుంటూండగానే తెలిసింది.. ఎమ్.బి.ఏ. పూర్తి చేసి ఏదో ఎడ్వర్టయిజింగ్ ఏజన్సీలో చాలా పెద్ద పొజిషనుకెదిగిందనీ, తన కింద పనిచేసే, తనకన్నా అయిదేళ్లు చిన్నయిన శశాంక్ చతుర్వేదిని పెళ్లి చేసుకుందనీ, చరణ్ పుట్టాక, ప్రొప్రయిటర్స్‌కి శశాంక్‌ని మేనేజింగ్ పార్టనర్‌గా తీసుకోమని చెప్పి, తను రిజైన్ చేసేసి గృహిణిగా మారిపోయిందని కూడా విన్నాను. తర్వాత వివరాలు ఫోను చేసి కనుక్కుందాం అనుకుని భోజనాల హాలు వైపు రెండు అడుగులు వేశాను.

ఇంతలో పక్కన బాల్కనీ వద్ద పెద్ద గొడవ. మా స్వరాజ్యం పిన్ని కూతురు సంధ్య నన్ను చూసి, పరిగెట్టి నా దగ్గరకు వచ్చి, ''బంటీ బాల్కనీ మీద నుంచి కింద రూఫ్ టైల్స్ మీదకి పడిపోయాడు. పైకెక్కడం రాదు. కిందకి జారిపోతాడేమోనని భయంగా వుంది. జ్యోతీ, డూ సమ్‌థింగ్ ప్లీజ్'' అంది గాభరాగా.

నేను వెంటనే అక్కడున్న ఇద్దరు కుర్రాళ్లని తీసుకుని కింద పోర్టికోలోకి గబగబా దిగాను బంటీ జారి పడితే పట్టుకోవడానికి. ఈలోగా ఒకాయన, అరవయ్యేళ్లు పైనుంటాయి, బాల్కనీ మీద నుంచి ఎజైల్‌గా దిగి, లాల్చీ జేబులో నుంచి లడ్డూ ఒకటి తీసి, బంటీకి 'ఇందా' అన్నట్టు చేయి జాచారు. బంటీగాడు వేసుకున్న జీన్స్ రఫ్‌గా వుండడం చేత అవి టైల్స్‌కి అంటుకుపోయి, వాడు జారకుండా అలాగే కూర్చుని, 'ఇయ్యి' అన్నట్టు చేయి జాపాడు. తనున్న ప్రమాదకరమైన పరిస్థితి వాడి పద్దెనిమిది నెల్ల బుర్రకి ఏమాత్రం పట్టినట్టు లేదు. ఒక్క వూపుతో వాడి రెక్క ఒక చేత్తోనూ, బాల్కనీ రైలింగ్ ఒక చేత్తోనూ పట్టుకుని బ్యాలన్సు చేస్తూ, ఆయన బంటీని వంగి చూస్తున్న సంధ్యకి అందించి, తను పైకెక్కి వచ్చేసారు. ఇదంతా క్షణాల మీద జరిగిపోయింది. కిందనున్న వాళ్లం నోళ్లు తెరుచుకుని చూస్తూ వుండిపోయాం.

నేను పైకొచ్చి, ఆయన చేయి పట్టుకుని, ప్రశంసా పూర్వకంగా అన్నాను.

''చాలామంది యువకులు కూడా చేయలేని పని మీరు స్కిల్‌ఫుల్‌గా దట్ టూ ఎట్ యువర్ ఏజ్, చేసి చూపించారు. ఇట్స్ రిమార్కబుల్?''

ఆయన నవ్వుతూ నా చేయి నొక్కి వెళ్లిపోబోతూ, ఆగి ''పరమ్?'' అన్నారు. నేనాయన ముఖంలోకి తేరిపార చూసి, ''రతన్!'' అని కౌగలించేసుకున్నాను. రత్నాకర్ కాకినాడలో నా స్కూల్ మేట్. స్కూల్లో అంతా మా యిద్దరినీ ఆడపేర్లతో పిలిచి ఏడిపించేవారు. మేమ్మటుకు ఒకరినొకరం, పరమ్, రతన్, అని పిల్చుకునే వాళ్లం. మేమిలా చిత్రంగా ఈ పెళ్లిలో కలవడం చాలా సంతోషమనిపించింది. ఇద్దరం ఒకళ్ల న్యూస్ ఒకళ్లకి త్వరగా చెప్పేసుకున్నాం. వాడు 'విశారద' అని డిగ్రీ కాలేజ్ స్థాపించి, ప్రిన్సిపాలుగా వున్నాడట. నేను స్టేట్స్ నుంచి హార్ట్ కేర్ స్పెషలైజేషన్ ఇండియాలో అందుబాటుకి తెచ్చి, హాస్పిటల్ కడుతున్నట్లు చెప్పాను. ''చాలా బావుందిరా'' అంటే, ''చాలా బావుందిరా'' అనుకుని, తర్వాత కలవడానికి ఏర్పాటు చేసుకుని, భోజనాల హాల్లోకి వెళ్లిపోయాం. అక్కడ కూడా రతన్ పెళ్లిపాటలవీ పాడి అదరగొట్టేశాడు. స్కూల్లో పాటల పోటీల్లో ఎప్పుడూ వాడిదే ఫస్టు. అన్నీ లతామంగేష్కర్ పాటలే పాడేవాడు, అప్పటికింకా వాయిస్ బ్రేక్ అవక.


తర్వాత ఒక రోజు హాస్పిటల్ పనుల్లోంచి తీరిక చేసుకుని, మిన్నీకి ఫోను చేసాను. దాని నలభై ఎనిమిదో బర్త్‌డేకి శశాంక్ ఇచ్చిన గిఫ్టు విడాకులుట. ఆఫీసులో పనిచేసే మాయా బాత్రాని పెళ్లి చేసుకోవడానికి నిశ్చయించుకున్నాడుట. ఆ అమ్మాయికి ఇరవై మూడేళ్లుట. వాళ్లిద్దరూ కలిసి 'పాట్' స్మోక్ చేస్తారుట. అదీ బంధం!

గొంతు నిండా బాధ నింపుకుని అంది మిన్నీ. ''జ్యోతన్నయ్యా, ఇవన్నీ అంగీకరించాను కానీ 'సొదా నీకు ఏభైయ్యేళ్లు వచ్చేస్తున్నాయి. బెడ్‌మీద ఛార్మ్ పోయింది. యూ ఆర్ టూ ఓల్డ్'' అని శశాంక్ ఆఖర్ని వేసిన చురక మాత్రం భరించలేకపోయాను. చరణ్ అప్పుడప్పుడే యవ్వనంలోకి అడుగుపెడుతున్నాడు. ఈ మాటలు వాడిమీద ఎటువంటి ప్రభావం చూపించుంటాయో ఆలో

చించు. ఇంకేం అభ్యంతరం చూపించకుండా డివోర్స్ పేపర్స్ మీద సంతకం పెట్టేసాను. ఆ వెంటనే 'సౌదాఘర్' మొదలు పెట్టేసాను. ఈ మూడేళ్లల్లో ఫర్మ్‌ని బాగా వృద్ధిలోకి తీసుకుని రాగలిగాను. చరణ్‌ని కాకినాడ మెడికల్ కాలేజ్‌లో చేర్చాను. వాడిని నీ అంత డ్డాక్టరుని చేయాలని నా కోరిక'' అని మిన్నీ ఫోనులో సైలెంట్‌గా అయిపోయింది. శబ్దం రాకుండా ఏడవడం దాని స్పెషాలిటీ.

''ఇప్పుడు నీ జ్యోతన్నయ్య దగ్గరలోనే వున్నాడుగా. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఫోను చేయి, ఏం ?'' అని దాన్ని ఊరడించి, మనసంతా భారంగా అయి, ఫోను పెట్టేసాను.

''పరమ్, నీతో చిన్న పని పడిందిరా. ఎప్పుడు కలుద్దాం?'' అని రత్నాకర్ ఒకరోజు ఫోను చేసాడు. టైము ఫిక్స్ చేసుకుని, వాడింటికి వెళ్లాను. ఇద్దరం లాన్‌లో కూర్చున్నాం, ఫ్రెష్‌లైమ్ సోడా సిప్ చేస్తూ.




''చెప్పు, ఏమిటి సంగతి?'' అన్నా.

''నాకు ఆరు నెల్లక్రితం ఎపెండిక్స్ ఆపరేషను అయింది. ఫిజికల్‌గా ఫిట్‌గానే వున్నాను. ఏవో కొన్ని పనులు చేయద్దన్నారు డ్డాక్టర్లు. ఇక్కడ డ్డాక్టర్లందరికీ నేను ఇంటిమేట్‌గా తెలుసు. నా భార్య శారదకి పుట్టిన పిల్లాడు పురిట్లోనే పోయేసరికి ఎక్యూట్ డిప్రెషన్ వచ్చి, ఆరోగ్యం బాగా దెబ్బతింది. చాలా యేళ్లు మా దూరపు బంధువు ఒకావిడని శారదకి తోడుగా ఇంట్లోనే వుంచాను. నేను రిటైరయిన సంవత్సరమే ఆవిడకి జాండిస్ వచ్చి, హఠాత్తుగా చనిపోయింది.

''ఆ తర్వాత నేనే చూసుకుందామని ప్రయత్నం చేసాను కానీ, నాకూ శారదకూ కన్సెక్టివిటీ పోయింది. డ్డాక్టర్ల సలహామీద, ఆవిడ మంచి కోరి, ఓల్డు ఏజ్ హోమ్‌లో పెట్టి పదేళ్లయింది. వెళ్లి చూసి వస్తూ వుంటాను. ఎవరితోనూ మాట్లాడదు. ఇంకా ఆ పోయిన పిల్లాడినే తల్చుకుంటూ వుంటుందని డ్డాక్టర్లు చెప్పారు. నేను చేయగలిగిందేమీ లేదని ఎప్పుడో నిర్ధారణకొచ్చేసాను. గిల్ట్ ఫీలింగ్ అనవసరమని సైకాలజిస్టులు కూడా చెప్పారు. ఇప్పుడీ విషయం ఎలా అడగాలో తెలియడం లేదు'' అన్నాడు రత్నాకర్ ఇబ్బందిగా అటూ, ఇటూ కదిలి.

''మీ ఆవిడ ఇన్నాళ్లకి 'కమ్ టు బెడ్ విత్ మీ' అందా ఏమిటి?'' అన్నాను, వాడి డిస్కంఫర్ట్‌కి కారణం వూహించి. స్టేట్స్‌లో ఇలాంటివి చాలా సాధారణ విషయాలు. ఇన్‌హిబిషన్స్ వుండవు. ఇండియాలో కొన్ని చెప్పడానికి మనుషులు మొహమాటపడతారు.


''కమ్ టు బెడ్ విత్ మీ అన్నది ఇంకొకరు'' అన్నాడు రత్నాకర్.

''నా విమెన్స్ కాలేజీ అంతా ఆడవాళ్లే. కానీ ఎవరినీ కన్నెత్తి, ఆ దృష్టితో నేనెన్నడూ చూడలేదు. పాటలు పాడుకోవడం, వినడం, తోటపనీ, పుస్తకాలూ, వీటితోనే టైము గడిపేసేవాడిని. సెక్స్ ఆలోచనకి తావిచ్చేవాడినే కాదు. అదీగాక, నాకు పెళ్లి అనే ఇన్‌స్టిట్యూషన్ అంటే ఎనలేని గౌరవం. శారదంటే తెలియజెప్పలేని లాయల్టీ. ఇవన్నీ కలిసి నన్ను పక్కదార్లు పట్టనివ్వాయి కావు. అలాంటిది, రెండేళ్లై, నాలో ఎప్పటినుంచో అణగిపోయిన లిబిడో అంతా పైకి లాగిందీ మనిషి. నా కాలేజ్ స్థాపించడానికి సాయపడి, 'విశారద' అన్న పేరు కూడా సూచించింది. అప్పుడేర్పడిన పరిచయం అనుకోకుండా ఇలా దగ్గరవడానికి దారితీసింది. ఆవిడ ఇదివరకే భర్త నుంచి విడాకులు పొందింది. సామాజికంగా అడ్డంకులనేవి లేకపోయినా, చాలా గౌరవ మర్యాదలతో వ్యవహరిస్తుంది.''



## మంచి మిత్రులు

**పరిస్థితులు ఎవర్ని మిత్రులుగా మారుస్తాయో, ఎవర్ని శత్రువులుగా మారుస్తాయో ఎవ్వరికీ తెలియదు. ఇప్పుడు సొట్టబుగ్గల సుందరి ప్రీతీజింతా, రంగీలా రాణి ఊర్మిళా మతోండ్కర్‌లు ఇప్పుడు మంచి మిత్రులుగా మారిపోయారు. కారణం ఏమిటంటే ఈమధ్య జీ ఛానెల్ వారు ఉత్తమనటిగా ఊర్మిళాని, మహిళా సూపర్‌స్టార్‌గా ప్రీతీని ఎంపికచేశారు. వీరిద్దరూ అవార్డులు అందుకోవడానికి వచ్చినప్పుడు ఎంతో క్లోజ్‌గా తిరిగారుట. 'కోయీ మిల్‌గయా', 'కల్‌హో నాహో' చిత్రాల్లో నటనకు ప్రీతీజింతాకి, 'భూత్' చిత్రంలో నటనకి గాను ఊర్మిళాకి ఈ అవార్డులు దక్కాయి.**




''నాకు నేనై ఏర్పరచుకున్న నిబంధన లన్నీ కూడా ఆవిడ సాహచర్యంలో పూర్తిగా మాయమయిపోయాయి. అయినా, మా ఈ సంబంధాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటాం, ఎవరికీ తెలియనీకుండా, ఫర్ అవర్ ఓన్ రీజన్స్.''

''నాకిప్పుడు యాభై ఎనిమిది. నీకన్నా రెండేళ్లు పెద్దనుకుంటా, ఈ వయసులో ఈ రకం ఆలోచనలేమిటి, కృష్ణా, రామా అని పడివుండక, అనే రకం ఇక్కడి నా పియర్సు. వాళ్ల నడిగే పరిస్థితి కాదు. అమెరికాలో నీ భార్య పోయాక నువ్వేం ఏర్పాట్లు చేసుకున్నావో నాకు తెలియదు. కానీ 'మేకింగ్ లవ్' అనేది నా జీవితంలో ఒక ముఖ్య భాగమయిపోయిందిప్పుడు. ఈ ఎజిలిటీ, మురుకూ,



వుత్సాహం, ఆరోగ్యం, ఇవన్నీ ఈ రెండేళ్ల ఏక్టివ్ లవ్ లైఫ్ ఫలితాలే. నా శరీరాన్ని చూసుకుంటే నాకే ఆశ్చర్యంగా వుంటుంది. దీనికింత కెపాసిటీ వుందా అని. ఆపరేషన్ తర్వాత కంట్రోల్లోనే వున్నాం, మేమిద్దరమూనూ. ఈమధ్యనే మళ్లీ కదలికలు మొదలయ్యాయి. ఏం చేయాలో, ఏది కూడదో, నువ్వు చెప్తావని ఈ మీటింగ్'' అని ముగించాడు రత్నాకర్.

వాడి అనెస్తీకి ముచ్చటేసింది నాకు. మర్నాడు క్లినిక్‌లో అమెరికా నుంచి అప్పుడే దిగుమతైన ఎక్విప్‌మెంటుతో కొన్ని టెస్టులు చేసి, 'పర్‌ఫెక్ట్ హార్ట్' అని రత్నాకర్‌ని సర్టిఫై చేసేసాను. 'గో ఎ హెడ్' అన్నప్పుడు వాడి ముఖంలో వెలుగుచూసి, వీడి జీవితం ఇంత కాంతిమయం చేసిన వనితాశిరోమణి ఎవరా, ఒకసారి కలిస్తే బాగుండును, అనుకున్నా. ఆ సంఘటన త్వరలోనే నాకెదురయింది.

హాస్పిటల్ ఓపెనింగ్, పబ్లిసిటీ, అంతా మిన్నీకి అప్పజెప్పేసాను. దాని మేధ చూస్తే, దీన్నేనా అన్ని మొట్టికాయలు వేసానూ, అనిపించింది. హాస్పిటల్‌కి మిన్నీ ఒక అమోఘమైన పేరు పెట్టింది. స్టేట్స్‌లో అంతా నన్ను సులువు కోసం 'డాక్టర్ జో' అనేవారు. మిన్నీ దాన్ని 'జో' 'స' అని పెట్టి, ఆఖర్ని కేపిటల్ 'హెచ్', ఫర్ హార్ట్ అన్నట్లు కలిపింది. అంతా ఒక పదంగా చదివితే 'జోష్' అని పలికింది. అంటే హిందీలో హుషారు, జల్సా అని అర్థం. ఓపెనింగ్‌కి హెల్త్ మినిస్టర్ని పిలిచి, మిన్నీ ప్రొటోకాల్ అదీ చాలా బాగా మేనేజ్ చేసింది. ప్రార్థనగీతం 'జ్యోతికలష్ చలకే' అని ఎవరో అమ్మాయి స్టేజి వెనక నుండి పాడుతూంటే, ఎవరా నన్నిలా హ్యామర్ చేస్తున్నారనుకున్నాను. ఆఖరి చరణం పాడుతూ, మైకు పట్టుకుని రత్నాకర్ స్టేజిమీదకి రాగానే, వాడి లతా వాయిస్ అనుకరణకి అంతా చప్పట్ల వర్షం కురిపించేశారు.

స్పీచిలూ అవీ అయి మినిస్టరు వెళ్లిపోయాక, రత్నాకర్ మళ్లీ స్టేజి మీద కొచ్చి, ''ఇప్పుడు 'జోష్ హాస్పిటల్' థీమ్ సాంగ్ ప్రెజెంట్ చేస్తున్నాం. గివ్ ఎ బిగ్ హేండ్ టు ది సింగర్'' అని ఎనౌన్స్ చేసి, వింగ్స్‌లోకి చేయి జూపాడు. తెల్లటి పట్టుచీర కట్టుకుని, రత్నాల సెట్టు పెట్టుకుని, ధగ ధగ మెరిసిపోతూ మిన్నీ స్టేజిమీదకొచ్చింది. నేను గుడ్లప్పగించి అలా చూస్తూ వుండిపోయాను.

రత్నాకర్ మైకు మిన్నీకిచ్చి, పక్కన నిలబడ్డాడు. మొదలెట్టింది మిన్నీ.

''కులాసా రాదోయ్ రమ్మంటే
మజాకా కాదోయ్ వలపంటే
ఖలేజా అంటూ వుండాలో..య్, రాజా
అదుంటే ఎపుడూ నిన్నూ ఎడబాయనోయ్..''

## సామర్థ్యం

**ఏ కెరీర్ అయినా నిజాయితీగా పనిచేయడం, అంకితభావం, ప్లానింగ్ ఎంతో అవసరం. తాను కూడా వీటినే ఎక్కువగా నమ్ముతానంటోంది టాబూ. 'కెరీర్‌లో ఎన్నో పాత్రలు పోషించాల్సి ఉంటుంది. అయితే ఏ పాత్ర అయినా మన వ్యక్తిత్వాన్ని పెంచేదిగా ఉండాలి. అంతేగానీ డబ్బుల కోసం ఏ పాత్రలంటే వాటికి ఓకే అనకూడదు' అంటోంది టాబూ. మనం అనుకున్న పాత్రలొస్తే మన టాలెంట్ ఏంటో నిరూపించుకోవాలి' అని చెప్పే టాబూ ఇప్పుడు చాలా మారిపోయింది. మునుపటితో పోలిస్తే ఆమె సెక్సీగా నటించడం నేర్చుకుంది.**

మిన్నీ అంత బాగా పాడగలదని అప్పుడు తెలిసింది నాకు. ఆడియన్స్‌తో పాటు నేను కూడా లేచిపోయి, చప్పట్లు కొడుతూ, ఈలలు వేస్తూ డాన్సు చేసేసాను. మిన్నీ నవ్వుతూ అందరి పక్కా చూస్తూంటే, ఆడియన్స్‌లో ప్రతి మగాడూ, చిన్నా పెద్దా తేడా లేకుండా, ఆ పాట తనను ద్దేశించే పాడుతోందనుకున్నాడంటే అతిశయోక్తి కాదు.

మధ్యలో మిన్నీ, 'రాజా...' అని నొక్కి పలికి రత్నాకర్ వైపు చూసింది. రత్నాకర్ చిన్న నవ్వు నవ్వాడు. ఆ క్షణాన నాకంతా అర్థమయిపోయింది. ఈలలూ అవీ సద్దుమణిగాక, నేనూ స్టేజీ మీద కెక్కిపోయాను ఉత్సాహంగా మైకు తీసుకుని, ''బావా ఎప్పుడు వచ్చితీవు'' అని శ్రీకృష్ణ రాయబారంలోని పద్యం, రఘురామయ్య గొంతులో అందుకున్నాను. స్టేట్స్‌లో కమల పోయాక తెలుగు పౌరాణిక నాటకాలేస్తూనే గడిపేవాడిని. అదే నా ఏర్పాటు!

అంతా చప్పట్లు కొడుతుంటే, మిన్నీనొక చేత్తో, రత్నాకర్ నొకచేత్తోనూ చుట్టేసి నిలబడి, ఇంతకన్నా జీవితంలో సంతోషమేముంటుంది, అనుకున్నాను.

మిన్నీ సాహచర్యంలో రత్నాకర్‌కీ, దాని పాటలోని సందేశాన్ని సరిగా అర్థం చేసుకున్న వాళ్లకీ నా అవసరం పెద్దగా పడలేదు. కానీ, జీవితంలోని సారాన్ని అతిగా జుర్రేసుకుందామనుకున్న కొందరు మాత్రం నా దగ్గరకి వస్తూనే వున్నారు. వాళ్లకి నా అనుభవంతోనూ, ఆధునిక పరికరాల ద్వారానూ ట్రీట్‌మెంట్ ఇస్తూనే వచ్చాను.

ఇలా జరుగుతూండగా...

ఒకరోజు ఛేంబర్‌లో కూర్చునున్నాను. జూనియర్ డ్యాక్టరు సుమంత్ తలుపు తోసుకుని లోపలికి వచ్చాడు. నాక్ చేయడం కూడా మర్చిపోయి, ''సర్, ఎమర్జెన్సీ. సివియర్ ఎటాక్. రెండోదిట. పేషంటు చాలా డిస్ట్రెస్‌లో వున్నాడు'' అన్నాడు గాభరాగా. ఐ.సీ.యూలో అన్నీ సిద్ధం చేయమని, పేషంటు స్ట్రెచర్ వైపు గబగబా నడిచాను. కొడుకు కాబోలు, ''ప్లీజ్ సేవ్ హిమ్ డ్యాక్టర్'' అంటున్నాడు, సుమంత్‌తో. ''వీ విల్ డూ అవర్ బెస్ట్'' అని అతని భుజం తట్టి, లోపలికి వెళ్లిపోయాను.

కేస్ షీట్‌లో పేరు 'శశాంక్ చతుర్వేదీ' అనుంది. ట్రీట్‌మెంట్ పూర్తి చేసి, పైకొచ్చి ''చరణ్!'' అని పిలిచాను. కారిడార్లో పచార్లు ఆపి, నావంక ఆశ్చర్యంగా చూసాడు. నా పరిచయం చేసుకుని, అసలేం జరిగిందో చెప్పమన్నాను. తలొంచుకుని, కొంచెం సిగ్గుతో చెప్పాడు. క్రిస్మస్ హాలిడేస్ తండ్రితో గడపడానికి వచ్చాడుట. వాళ్ల డాడీ, మాయా ఆంటీతో బెడ్‌రూమ్‌లో వుండగా ఎటాక్ వచ్చిందిట. ''హౌ ఈజ్ హిజ్ కండిషన్?'' అనడిగాడు ఆదుర్దాగా.

''హీ విల్ పుల్ త్రూ దిస్ టైమ్. కాని ఇక మీదట జాగ్రత్తగా వుండాలి, యూ నో వాట్ ఐ మీన్!'' అన్నాను. తలూపాడు.

''డాడీ ఎవర్నీ లెక్క చేయడు. మాయా ఆంటీ అంటే అబ్సెషన్. ఆవిడ్ని ప్లీజ్ చేయడానికీ, యంగ్‌గా కనిపించడానికీ ఏవేవో వేస్తుంటాడు. ఆంటీ ఇతని వీక్‌నెస్ కనిపెట్టి ఒక ఆటాడిస్తూ వుంటుంది. మొన్ననే విన్నాను, ''శష్, యూ హేవ్ గాన్ టూ ఓల్డ్ యార్'' అంటూంటే, దాంతో డాడీ ఇదిగో ఇలా...'' అని చరణ్ కళ్లమ్మట నీళ్లు పెట్టేసుకున్నాడు.

''మమ్మీకి ఎలా చెప్పాలో తెలియడం లేదు'' అన్నాడు కళ్లు తుడుచుకుంటూ.

''నేను చెప్తాలే'' అని వాడిని సమాధానపరిచి ఇంటికి పంపేసాను. కానీ మిన్నీకి ఈ వివరాలన్నీ చెప్పి దాని సంతోషమయ జీవితంలో కలత కలిగించడం నాకు ఇష్టం లేకపోయింది. అదీగాక, చరణ్ విషయంలో మిన్నీ భయాలేవీ నిజం కాలేదు. వాడు తండ్రిని మెచ్యూరిటీతో హ్యాండిల్ చేస్తున్నాడనే చెప్పుకోవాలి.

ప్లెజర్ సీకింగే జీవిత పరమార్థం అనుకునే శశాంక్ లాంటి వాళ్లకి ఆ ప్లెజర్ అందినట్లే అంది, ఇట్టే దూరమయి, ఇలాంటి పెయిన్‌ఫుల్ పరిస్థితి ఎదురవుతుంది. అదే రతన్ విషయాన్ని తీసుకుంటే, ఆ పరిస్థితే తారుమారయింది. అతను తీసుకున్న నిర్ణయాలన్నీ ఓర్పుతోనూ, సహృదయతతోనూ తీసుకున్నవీ, ఇతరులకు ఏమాత్రం హాని చేయనివీనూ. అరవయ్యో పడి దగ్గర వున్న సమయంలో సౌఖ్యం అతన్ని వెదుక్కుంటూ వచ్చింది మిన్నీ రూపంలో. అతని విగర్, వైటాలిటీ, యూత్‌ఫుల్‌నెస్ ఇవన్నీ మిన్నీ ప్రేమలోంచి పుట్టినవేకానీ, 'వయాగ్రా'ల వల్ల కాదు. ఆ మిన్నీయే శశాంక్‌కి పనికి రాలేదు. పనికొచ్చిందనుకున్న మాయా అసలు విషయానికొచ్చేటప్పటికి 'ఛీ' కొట్టింది.

రాత్రి ఇవన్నీ నెమరు వేసుకుంటూంటే నాకే మనిపించిందంటే...సౌఖ్యం ఒక తళ తళ మెరిసే తటాకం లాంటిది. అందులోకి తొంగిచూస్తే మన మనోఫలకం కనిపిస్తుంది. మన జీవిత దృశ్యాలన్నీ ఆ ఫలకం మీద స్వచ్ఛంగా ప్రతిబింబిస్తే, మన మనసు నిర్మలంగా వున్నట్లే... ఇతరుల సుఖం గురించి ఆలోచించే హృదయాలు ఎప్పుడూ సంతోషంగానే వుంటాయి. వాటిని ఏ అనారోగ్యమూ అంటదు.

ఖలేజాలన్నీ కులాసాగా వుంటే, నా వంటి వాళ్ల హైటెక్ హాస్పిటల్స్ ఎప్పుడూ ఖాళీయే. నాక్కావలసింది కూడా అదేనని నేను చెప్తే మీరు నమ్మాల్సిందే!

☆

## చర్చనీయాంశం

**సెల్‌ఫోన్లు వచ్చాక జీవనసరళి బాగా మారిపోయింది. మనం ఎక్కడున్నా, ఏం చేస్తున్నా మనతో మాట్లాడాలనుకునేవారి పని సులువైపోయింది. వీటితో కొన్ని చిక్కులు కూడా వచ్చిపడుతున్నాయి. అందాలభామ భూమిక మొన్నామధ్య తన సెల్‌ఫోన్‌ని చాలా సేపుఆఫ్ చేసి పెట్టేసింది. ఫ్లైట్‌లో వెళుతున్న భూమిక విమాన సిబ్బంది కోరికమేరకు సెల్ ఫోన్ ఆఫ్ చేసేసింది. ఫ్లైట్ ల్యాండ్ అయి బయటికి వచ్చాక చాలాసేపటివరకూ ఆమె సెల్‌ఫోన్‌ని ఆన్ చేయకుండా అలాగే ఉంచేయడం చర్చనీయాంశం. కారణం ఏమిటో ఎవ్వరికీ అర్థంకాలేదు. ఫ్లైట్ ఎక్కిన వారు అది గమ్యస్థానం చేరేటప్పటికి అయిదు నిముషాలు లేట్ అయినా వారి బంధువుల్లో ఆందోళన ఎక్కువైపోతుండడంతో సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు.**

